ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఏ.ఎస్ – శ్రీమతి ఏం. గౌతమి, ఐ.ఏ.ఎస్.(2014) – ప్రైవేటు వ్యవహారాల పై Ex- ఇండియా ఆర్జిత సెలవు మంజూరు - ఉత్తర్వులు – జారీ.

---

సాధారణ పరిపాలన (అతి గోపనీయం .ఏ ) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య:1144 తేది:23.05.2019

పరిశీలించండి:

శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, ఐ.ఏ.ఎస్.( 1993), కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి, వారి లేఖ తేది:18.05.2019 తో పాటు గా శ్రీమతి ఏం. గౌతమి, ఐ.ఏ.ఎస్.(2014), ఉప కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి, వారి లేఖ తేది:15.05.2019.

***

ఉత్తర్వులు :-

పై సూచికలో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము, శ్రీమతి ఏం. గౌతమి, ఐ.ఏ.ఎస్.(2014), ఉప కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి వారికి, వ్యక్తిగత వ్యవహారాల పై థాయిలాండ్ వెళ్ళుటకు, 13 రోజుల Ex- ఇండియా ఆర్జిత సెలవును తేది.27.05.2019 నుండి తేది.08.06.2019 వరకు మంజూరు చేయడమైనది. మరియు ముందస్తు, తరువాతి కాలము నాటి సాధారణ సెలవులైన తేది.26.05.2019 మరియు 09.06.2019 నాడు వినియోగించు కొనుటకు గాను అనుమతించడమైనది. పై సెలవు కాలంలో సదరు అధికారి భారత దేశము ను వదిలి వెళ్ళుటకు గాను అనుమతించడమైనది.

2. F.R.26 (b) (II) ప్రకారం, శ్రీమతి ఏం. గౌతమి, ఐ.ఏ.ఎస్.(2014), ను ప్రస్తుత వేతనం నందు కొనసాగిస్తూ ఆమె సెలవులో వెళుతున్నారని ధృవీకరించబడినది.

3. పై పర్యటనకు సంభందించి, సదరు అధికారి దగ్గరి బంధువుల నుండి తప్ప ఏ విదేశీ ప్రభుత్వము నుండి కాని/ ప్రైవేటు సంస్థ నుంచి కాని ఎటువంటి ఆతిధ్యమును స్వీకరించరాదు.

4. పై సెలవు కాలము నందు, కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి వారు, ఉప-కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి పదవికి గాను, తగిన ఇంచార్జ్ ఏర్పాట్లు చేయుదురు.

5. పై సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత, శ్రీమతి ఏం. గౌతమి, ఐ.ఏ.ఎస్.(2014), వారిని మరల ఉప-కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి గా నియమించడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

**ఎల్.వి. సుబ్రహ్మణ్యం**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రతి:-

శ్రీమతి ఏం. గౌతమి, ఐ.ఏ.ఎస్.(2014), ఉప కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి వారికి.

కార్యనిర్వాహణ అధికారి, తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి వారికి.

చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

(త్రిప్పి చూడుము)

<u>నకలు ప్రతి:</u>

ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి / ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారల వ్యక్తిగత కార్యదర్శులు

విడి ప్రతి / స్టాక్ ఫైల్.

// ఉత్తర్వులమేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయ)